క్లుప్తంగా

రోప్ స్కిప్పింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



రోప్ స్కిప్పింగ్ పోటీల్లో విజేతలు

పాలకొల్లు సెంట్రల్: భీమవరం బ్రోనింగ్ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన 66వ రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో స్థానిక భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. స్పీడ్ స్ప్రింట్ రిలే బాలుర 14 ఏళ్ల విభాగంలో ఎ.షణ్ముఖ శశాంక్ (8వ తరగతి), ఎస్ బోబులేశ్వరగుప్తా (7వ తరగతి) రజత, పతకాలు, బాలికల విభాగంలో టి.తనిష్క (8వ తరగతి), ఆర్ ప్రణతి (6వ తరగతి) కాంస్య పతకాలను సాధించారు. 17 సంవత్సరాల్లోపు బాలుర విభాగంలో విద్యార్థులు రజిత పతకం సాధించారు. విజేతలు జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ఎంఎస్ఎస్ మూర్తి సోమవారం తెలిపారు. ప్రిన్సిపాల్ జి.పద్మకళ, డి.భవాని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నరసాపురం: స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ చెప్పారు. సభ్యులంతా సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

భోజనంలో నాణ్యత పాటించాలి



కాళీపట్నం పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ, నాయకులు

మొగల్తూరు: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని వైస్ ఎంపీపీ కవురు సీతామహాలక్ష్మి సూచించారు. సోమవారం కాళీపట్నం పడమర పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలును ఆమె పరిశీలించారు. పలు సూచనలు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కవురు ఆదినారాయణ, కవురు సుబ్రహ్మణ్యం, దొంగ నాగముని, జక్కంశెట్టి ఏడుకొండలు, కవురు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

నరసాపురం రూరల్: నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామ సచివాయంలో సోమవారం మండల న్యాయసేవాసంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించారు. కొనుగోలు చేసిన వస్తువుకు వారంటీ ఉన్నప్పటికీ ఉచితంగా రిపేరు చేయకపోతే వినియోగదారుల ఫోరానికి ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చని మండల నాయయసేవాసంస్థ ఉచిన న్యాయవాది గన్నాబత్తుల శివాజీ చక్రవర్తి అన్నారు. న్యాయవాదులు నారిన శ్రీనివాసరావు, దొంగ నర్సింహరాజు తదితరులు మాట్లాడారు. వస్తువు కొనుగోలుపై బిల్లు తీసుకోవాలని వినియోగదారులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాలకొల్లు మండల సమాఖ్య కార్యవర్గం ఎన్నిక



మండల సమాఖ్య కార్యవర్గాన్ని అభినందిస్తున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్‌సీపీ పాలకొల్లు కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మైలవరపు ప్రశాంతి, కార్యదర్శిగా కాసా నాగ వెంకట ధనలక్ష్మి పద్మ జ్యోతి, కోశాధికారి మిద్దే వెంకటలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ కమిటీ రెండేళ్ల పదవిలో కొనసాగుతుంది. వీరు సోమవారం జెడ్పీచైర్మన్ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం నుంచి లభిస్తున్న రాయితీలను అందించడంలో కృషి చేయాలని ఆయన సూచించారు

పవన్‌కు జోగయ్య లేఖ

పాలకొల్లు సెంట్రల్: జనసేన పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో రూపొందించాల్సిన అంశాలపై ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు రాసిన లేఖను కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య సోమవారం సాయంత్రం విడుదల చేశారు. ఫిబ్రవరిలో ఏదో ఒకరోజు సమయం కేటాయిస్తే విజయవాడ వచ్చి ఆయన్ని కలుస్తామని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

సాక్షి, భీమవరం : భీమవరం టూటౌన్ ప్రాంతంలోని బీసీ కాలనీకి చెందిన కె.శ్రీనివాస్ అనే వ్యక్తి ఈనెల 23వ తేది నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఎస్సై ఎండీ బాజీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాంధేయ మార్గం అనుసరణీయం



మేడపాడులో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటరమణ, అధికారులు



పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో నివాళులర్పిస్తున్న దృశ్యం



వైఎన్ కళాశాల గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

యలమంచిలి: నేటి సమాజంలోని ప్రతి ఒక్కరికీ గాంధీ అనుసరించిన శాంతి, సహన మార్గాలు అనుసరణీయమని ఎంపీపీ రావూరి వెంకటరమణ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మేడపాడులో సోమవారం ఆమె తహసీల్దార్ లక్కు నరసింహారావు, ఎంపీడీఓ చివటం త్రిశూలపాణిలతో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ నరసింహారావు, ఎంపీడీఓ త్రిశూలపాణిలు మాట్లాడుతూ గాంధీ నేటి యువతరానికి ఆదర్శనీయుడన్నారు. కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ, నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, కుక్కల సుబ్బారావు, గాది వరదయ్య, డేగల వెంకటేశ్వరరావు, కుక్కల బాలచంద్రన్, పెచ్చెట్టి సత్యనారాయణ, ముద్దల వీరన్న గ్రామ కార్యదర్శి మన్నే మాధురి, వీఆర్వో తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో..

పాలకొల్లు సెంట్రల్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీభవన్, గాంధీబొమ్మల సెంటర్ వద్ద మహాత్మాగాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు యడ్ల శివాజీ, బోనం వెంకట్రావు, వర్ధనపు కాసు, కొలుకులూరి అర్జునరావు, బొలిశెట్టి భానుప్రకాష్, కడలి భాస్కరరావు పాల్గొన్నారు.

● వాసవీ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వరరావు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సెక్రటరీ రేపాక ప్రవీణ్‌భాను, బంగారు బుజ్జి, ఎస్ కామేశ్వరరావు, చక్కా చిన్నగొల్లబాబు, సలాది జనార్ధనరావు, మాటూరి నరసింహమూర్తి, కారుమూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ భవనంలో గాంధీజీ విగ్రం వద్ద నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బన్‌ల పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు యిమ్మిడి రాజేష్, సెక్రటరీ పలివెల శివ, ట్రెజరర్ చవ్వా సతీష్‌కుమార్, సభ్యులు, ఆసుపత్రి సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.

● దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శోభారాణి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థినులు రచించిన వ్యాసాలు, కవితలు, గేయాలతో కూడిన ఎక్స్‌ప్రెషన్స్ పేరుతో కాలేజీ పత్రికను విడుదల చేశారు. వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, కొమ్ముల మురళీకృష్ణ, డాక్టర్ కేఎస్‌పిఎస్ వర్మ, సీపీడీసీ సభ్యులు నారాయణరావు, అధ్యాపకులు జాన్‌రాజు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జాతి నిర్దేశకుడు గాంధీజీ

నరసాపురం: గాంధీజీ జాతి నిర్దేశకుడని వైఎన్ కళాశాల పీజీ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ నిమ్మల చింతారావు అన్నారు. గాంధీ అధ్యయన కేంద్రం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని గాంధీ విగ్రహానికి పూటమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలో ర్యాలీ చేశారు. నేటితరం గాంధీ చరిత్రను తెలుసుకోవాలని అతిథులు సూచించారు. గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ ఏపీ అప్పారావు, హెచ్‌ఆర్డీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చినిమల్లి శ్రీనివాస్, పోలిశెట్టి రఘురామారావు పాల్గొన్నారు.

● బీజీబీఎస్ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె.రజనీకుమారి పాల్గొన్నారు

మొగల్తూరులో..

మొగల్తూరు: స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం సభ్యులు సంకా గుప్తా, సీమకుర్తి బాలాజీ, మానేపల్లి చిన్న, కారుమూరి రవి, నాగబాబు, రమేష్, అనంతపల్లి అనిల్ పాల్గొన్నారు.

జాతిపితకు నివాళి

పెనుగొండ: గాంధీ బొమ్మల సెంటర్‌లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి మౌనం పాటించారు. గాంధీ చూపిన శాంతి మార్గంలో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వచ్ఛం సంఘాల నాయకులు పప్పొప్పుల సూర్యనారాయణ, పాశల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడుకి నివాళి

పాలకొల్లు అర్బన్: స్థానిక మన్యం జగ్గమ్మగారి సత్రం వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. గంగా పవన్, జోగి వెంకటేశ్వరరావు, ట్రస్టీలు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



తూర్పుపాలెంలో సమస్యలు వింటున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. సోమవారం తూర్పుపాలెంలోని కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలోని నీటి ఎద్దడి ఎదుర్కొనే ప్రాంతాలను గుర్తించి నివారణకు చేపట్టాల్సిన పనులను ప్రతిపాదించాలన్నారు. అనంతరం పలు గ్రామాల నుంచి వచ్చిన వారి సమస్యలను పరిశీలించారు. దొంగరావిపాలెంలో కమ్యూనిటీ భవన నిర్మాణం త్వరలోనే ప్రారంభిస్తామని, నిధులు మంజూరు చేశామని మాజీ మంత్రి చెరకువాడ ఆ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఉపాధి కల్పించాలంటూ సిద్ధాంతం ఇసుక కార్మికులు ఆయనకు విజ్ఞప్తి చేశారు. తూర్పుపాలెంలో టవర్ నిర్మాణంపై గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, ప్రస్తుతానికి టవర్ నిర్మాణం నిలపుదల చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సి), ఆచంట మండల సర్పంచ్ చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, కర్రి వేణుబాబు, నేలపూడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



ఆచంటలో ప్రజలకు అందిన లబ్ధిని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో ప్రతి వర్గానికి సంక్షేమాన్ని అందించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేదోడుగా నిలిచారని మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం ఆచంటలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించి, సీఎం జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. మూడున్నరేళ్లలో పేదలకు సీఎం జగన్ అండగా నిలవడం వల్లే ప్రతి గడపకూ వెళ్లి వారికి అందించిన సంక్షేమాన్ని వివరిస్తున్నామని శ్రీరంగనాథరాజు చెప్పారు. అవినీతికి తావులేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాల లబ్ధి నేరుగా ఖాతాల్లో జమచేస్తున్నట్టు తెలిపారు. ప్రతిపక్షనేత చంద్రబాబు, ఇతర నాయకులు చేస్తోన్న దుష్ప్రచారాన్ని నమ్మితే మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, ఎంపీటీసీ తప్పెట్ల విజయకుమారి వెంకట్రావు, దేవస్థానం చైర్మన్లు నెక్కంటి రామలింగేశ్వరరావు, కుక్కల కిరణ్, స్థానిక నాయకులు మనవర్తి విజయకుమార్, మండేలా శ్రీనివాస్, అడ్డాల సూర్యప్రసాద్, కవురు గురుకృష్ణ, కాండ్రేగుల కనకయ్య, గురుజు కోట శ్రీనివాస్, కేతా రామారావు, వేండ్ర రమణ, దొమ్మేటి రాంబాబు, నల్లూరి చందు, కడలి సత్యనారాయణ, ప్రసాద్, దిద్దే శ్రీనివాస్, పాలపర్తి రాజా, వేణుమాధవ రెడ్డి పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయం

జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్



సచివాలయ కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్

యలమంచిలి: 2024 ఎన్నికల్లో విజయం మనదేనని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. దొడ్డిపట్లలో సచివాలయల కన్వీనర్ల మండల అధ్యక్షుడు ఓదూరి భాస్కరరావు అధ్యక్షతన సోమవారం ఏర్పాటుచేసిన సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న పారదర్శక పాలనకు ప్రజలంతా హారతులు పడుతున్నట్టు చెప్పారు. ప్రతిపక్ష పార్టీలన్నీ పోటీ చేసినా జగనన్నకే ఓటేయడానికి ఓటర్లంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఇందుకు సిఫారసులు లేకుండా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందించడమే కారణమని తెలిపారు. ప్రజల మధ్య తిరిగే పాలన అందిస్తోన్న సీఎం జగన్‌కు బాసటగా నిలుద్దామన్నారు. సచివాలయల కన్వీనర్ల మండల అధ్యక్షుడు భాస్కరరావు మాట్లాడుతూ స్థానిక నాయకులు, కార్యకర్తలు సహకారంతో సచివాలయల కన్వీనర్లంతా చిత్తశుద్ధితో పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఎంపీపీ రావూరి వెంకటరమణ మాట్లాడుతూ సమష్టిగా పనిచేసి పార్టీని గెలిపిద్దామని అన్నారు. సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛమైన పాలనతో ప్రజలంతా హాయిగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు గొల్లపల్లి శ్రీనివాసరావు, కొప్పాడి శశుబాబు సర్పంచ్‌లు, చిలుకూరి సుబ్బారావు, ఆకుల సూర్యనారాయణ, పాలంకి శ్రీనివాసరావు, కవురు గోపి నాయకులు ఉచ్చుల స్టాలిన్, బోనం బులివెంకన్న, శిరిగినీడి రామకృష్ణ, గుర్రాల వెంకట్రావు, ఇలపకుర్తి నరసింహారావు (పండు), వీరా ఉమాశంకర్, జవదాల సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు నిర్మూలనే ధ్యేయం



కొడమంచిలి సచివాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పెనుగొండ: రాష్ట్రంలో కుష్టు నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. సోమవారం కొడమంచిలి గ్రామ సచివాలయం వద్ద కుష్టు నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. కుష్టు నివారణకు ప్రభుత్వం గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని, కుష్టు అంటువ్యాధి కాదని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గౌతమ్, ఏఎన్ఎంలు పుష్పరాజ్యం, రమణ, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుష్టు నుంచి కాపాడుకోవచ్చు

పాలకొల్లు సెంట్రల్: కుష్టు వ్యాధి లక్షణాలను త్వరగా గుర్తించడం వల్ల సకాలంలో వైద్యం అందించి అంగవైకల్యం నుంచి కాపాడుకోవచ్చని డాక్టర్ జాన్ లియో తెలిపారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ, కుష్టు నిర్మూలనపై సోమవారం స్థానిక బంగారువారి చెరువుగట్టున ఉన్న అర్బన్ పీహెచ్‌సీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందేశాన్ని చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. డీపీఎంఓ రాంప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ముత్యాల శ్రీనివాసు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుష్టు నివారణ అందరి బాధ్యత

పాలకొల్లు అర్బన్: కుష్టు రోగ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రోటరీక్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు పట్టణంలోని 1, 2, 3 వార్డులకు చెందిన సచివాలయంలో గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే స్పర్శ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి కుష్టు నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డా.జాన్ లియో, అర్బన్ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ జక్కంపూడి రాంప్రసాద్, సీఎంఎం రత్నాకర్, ముత్యాల ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వరిలో ఆకు ఎండు తెగులు



బ్రాహ్మణచెర్వులో కుళ్లిన దుబ్బును పరిశీలిస్తున్న ఏఓ మాధురి

పెనుమంట్ర: దాళ్వా సాగులో ఎంటీయూ 1121 రకం వరి దుబ్బులు అక్కడక్కడా చనిపోతున్నాయని, ఇది బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులని మండల వ్యవసాయశాఖ అధికారిణి ఎం.జయ దుర్గామాధురి అన్నారు. సోమవారం పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెరువు గ్రామంలో రైతు గునుపూడి మురళీకృష్ణకు చెందిన వరి చేనును ఆమె సందర్శించారు. అక్కడక్కడా దుబ్బులు చనిపోవడాన్ని గుర్తించారు. ఇది ఆకు ఎండు తెగులని, చేలోని నీటిని బటకు వదిలేసి మూడు నుంచి నాలుగు రోజులు ఆరగట్టిన తరువాత ప్లాంటామైసిన్ 50 గ్రాములు, కొసైడ్ 250 గ్రాముల మందును కలిపి ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. ఈ తెగులు కనిపించిన వెంటనే నత్రజని ఎరువును తాత్కాలికంగా నిలిపి, పొటాష్ ఎరువులు ఎకరాకు 15 కిలోలు చొప్పున వేయాలని ఆమె సూచించారు.

వసంత్‌కుమార్ సేవలు మరువలేనివి



వసంత్‌కుమార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



వసంత్‌కుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ నడపన

నరసాపురం: జిల్లా అభివృద్ధిలో మాజీ మంత్రి వట్టి వసంతకుమార్ చేసిన సేవలు మరువలేనివని పలువురు నియోజకవర్గ కాపుసంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో వసంతకుమార్ మృతికి శ్రద్ధాంజలి ఘటించి, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఉమ్మడి ఏపీలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో వట్టి సమర్థవంతంగా పనిచేశారని, ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. నాయకులు కోటిపల్లి సురేష్, కావలి నాని, చిట్టూరి కృష్ణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వన్నెంరెడ్డి శ్రీనివాస్, బళ్ల వెంకటేశ్వరరావు, తమ్మిశెట్టి బాబ్జి పాల్గొన్నారు.

మాజీ మంత్రి వట్టికి నివాళి

పాలకొల్లు అర్బన్: మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ మృతి పట్ల జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. వైఎస్సార్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడపన చిన సత్యనారాయణ తదితరులు ఉంగుటూరు మండలం పూళ్ల సమీపంలోని ఎంఎంపురం వెళ్లి వసంత్‌కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వసంత్‌కుమార్ తండ్రి పార్థసారథితో వారికున్న రాజకీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయనకు మనోధైర్యం చెప్పారు.

కాపు క్లబ్ ఆధ్వర్యంలో..

పాలకొల్లు సెంట్రల్: పట్టణ కాపు క్లబ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్‌కు నివాలులర్పించారు. స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద వసంత్‌కుమార్ చిత్రపటానికి, మహాత్మా గాంధీజీ వర్ధంతి, అమరవీరుల దినోత్సవం సందర్భంగా గాంధీ, అల్లూరి సీతారామరాజు, అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ గవర్నర్ ముచ్చర్ల సంజయ్, అధ్యక్షులు పెనుమాక రామ్మోహనరావు, జక్కంపూడి మదన్, కానూరి ప్రభాకర్, రావూరి సుధ, ఉనికెల శ్రీనివాస్, గాదె ఆంజనేయులు, చుండూరి రంగయ్య నాయుడు, ముద్దాల శివాజీ, పస్యావుల రవి, కుంపట్ల రాజా, చేగొండి బాబీ తదితరులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతితో ఖర్చు తగ్గించుకోవచ్చు



మాట్లాడుతున్న వరి పరిశోధనా కేంద్రం సహ సంచాలకురాలు డాక్టర్ వరలక్ష్మీ

ఉండి : వెదజల్లే పద్ధతిని అనుసరిస్తే రైతులు వరి సాగులో ఖర్చులు తగ్గించుకుని అధిక లాభాలు పొందవచ్చునని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ వరి పరిశోధనా కేంద్రం సహ పరిశోధనా సంచాలకురాలు డాక్టర్ ఎం.వరలక్ష్మి అన్నారు. ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారంలోని కృషీ విజ్ఞాన కేంద్రంలో సోమవారం శాస్త్రీయ సలహాసంఘు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన విస్తరణాధికారి డాక్టర్ బి.ముకుందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వారికి శాస్త్రవేత్తలు తగు సేవలు అందించాలన్నారు. డాక్టర్ ముకుందరావు మాట్లాడుతూ కేవీకే, ఏరువాక కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలతో కలసి పనిచేయాలని సూచించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియచెప్పి వాటి సాగుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో కేవీకే హెడ్ డాక్టర్ మల్లిఖార్జునరావు, డీపీఎం వై నూకరాజు, ప్రకృతి వ్యవసాయం డీపీఎఫ్ ఈ ఆనందరావు, మత్స్య పరిశోధనా కేంద్రం ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ నీరజ, మార్టేరు, కేవీకే, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో అశ్రద్ధ చేయొద్దు



ప్రజా సమస్యలు వింటున్న సబ్‌కలెక్టర్ సూర్యతేజ

నరసాపురం: స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అశ్రద్ధ చేస్తే చర్యలు తప్పవని అధికారులను సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజ హెచ్చరించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజా సమస్యలపై 28 ఫిర్యాదులు అందించినట్టు చెప్పారు. వృద్ధులు, నడవలేని వారి వద్దకే సబ్‌కలెక్టర్ వెళ్లి వినతులు స్వీకరించారు. రేషన్‌కార్డులు, హౌసింగ్, భూతగాదాలు తదితర అంశాలపై ఎక్కువ ఫిర్యాదులు అందాయన్నారు. మండలస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటేనే డివిజన్ స్థాయిలో ఫిర్యాదు చేయాలని సూచించారు. వ్యక్తిగత తగవులు, కోర్టు వివాదాల్లో ఉన్న సమస్యలు స్పందన కార్యక్రమంలోకి తీసుకురాకపోవడం మంచిదన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారులు, వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నరసాపురం: స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ చెప్పారు. సభ్యులంతా సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.